
5G
09.30 AM
NSDL
Technology, Trust & Reach
టోల్ ఫ్రీ నెంబర్. 1800 222 990
డిపాజిటరీకి వివేకవంతులైన
పెట్టుబడిదారుల గైడ్
స్మార్ట్ గా ఉండండి
తెలివిగా ఉండండి
సరళీకృతం
చేయబడిన డీమాట్

# సూచిక


## A.మనం ప్రాథమిక విషయాలతో ప్రారంభిద్దాం 2

౧.క్యాపిటల్ మార్కెట్ అంటే ఏంటి?
౨.సెక్యూరిటీలు అంటే ఏంటి? ప్రైమరీ మరియు సెకండరీ మార్కెట్లు అంటే ఏంటి?
3. క్యాపిటల్ మార్కెట్లలో ఎన్ఎస్డిఎల్ పాత్ర ఏంటి?
౪. ఒక ఎన్ఎస్డిఎల్ డీమాట్ ఖాతాను ఎలా తెరవాలి?
౫.మీ ఎన్ఎస్డిఎల్ డిమాట్ ఖాతాతో మీరు ఏం చేయవచ్చు?

## ఎన్ఎస్డిఎల్ డిమాట్ ఖాతాతో అందజేయబడుతున్నవి. 5

౧)ఎన్ఎస్డిఎల్ స్పీడ్-ఇ సేవ
౨)ఎన్ఎస్డిఎల్ మొబైల్ యాప్ మరియు ఐడియాస్ సేవ
3)ఎన్ఎస్డిఎల్ కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్మెంట్ (సిఎఎస్)
౪)ఎన్ఎస్డిఎల్ ఇ-వోటింగ్ సేవ

## ఒక వివేకంగల పెట్టుబడిదారుగా ఉండటం 7

1) మీరు ఒక వివేకంగల పెట్టుబడిదారుగా ఉన్నారని నిర్ధారించుకోండి.
2) మీ డీమాట్ ఖాతా గురించి జాగ్రత్త తీసుకోవడం

## D. మరింత సమాచారం 9

1. డివిడెండ్ / షేర్లకు ఐఇపిఎఫ్ నుండి వాపసు పొందడం
2. సెక్యూరిటీల బదిలీకి డిమాట్ తప్పనిసరి
3. జాబితా (లిస్ట్) చేయబడని పబ్లిక్ కంపెనీలకు డిమాట్ తప్పనిసరి
4. పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు
5. ఫిర్యాదుల పరిష్కారం
6. ఇతర ఉపయోగకరమైన సేవలు


ఈ ప్రచురణ ఎన్ఎస్డిఎల్ ఇన్వెస్టర్ ప్రొటెక్షన్ ఫండ్ ట్రస్ట్ వారి ఒక ఇనీషియేటివ్

**ప్రియ పాఠకులారా,**

ఎన్ఎస్డిఎల్ (NSDL) పై మీ ఆసక్తికి మా 'ధన్యవాదాలు'.
ప్రతి ఒక్క భారతీయుడు కేవలం ఒక పెట్టుబడిదారు కాకుండా ఒక 'వివేకవంతులైన పెట్టుబడిదారు' గా అవాలని ఎన్ఎస్డిఎల్వ్యద్ధ మేము విశ్వసిస్తాము.
ఈ బుక్లెట్ చదవాలనే మీ నిర్ణయాన్ని మేము అభినందిస్తున్నాము మరియు అందజేయబడిన సమాచారం నుండిమీరు ఖచ్చితంగా ప్రయోజనం పొందుతారని మేము భావిస్తున్నాము.
ఈ బుక్లెట్లో అందించబడిన సమచారం ఒక 'వివేకవంతమైన పెట్టుబడిదారు'గా మారే దిశగా ఒక అడుగు వేయడానికిమీకు సహాయపడుతుంది
ఎన్ఎస్డిఎల్కు ఒక చిన్న పరిచయమే కాకుండా, మీరు ఒకసారి డిమాట్ ఖాతా తెరిచిన తర్వాత మేము అందించే వివిధ సేవలను సంగ్రహించాము
ఒకవేళ, మీకు మరింత సమాచారం లేదా ఏదైనా స్పష్టీకరణ అవసరమైతే మమ్మల్ని సంప్రదించడానికి దయచేసి సంకోచించకండి

**భవదీయులు,**
**ఎన్ఎస్డిఎల్ బృందం**

# A. మనం ప్రాథమిక విషయాలతో ప్రారంభిద్దాం

## 1) క్యాపిటల్ మార్కెట్ అంటే ఏంటి?

క్యాపిటల్ మార్కెట్ అనేది, సరళంగా చెప్పాలంటే క్యాపిటల్ (మూలధనం) లేదా ఫండ్స్ (నిధుల) కోసం ఒక మార్కెట్, ఇందులో వారి వ్యాపార ప్రయోజనాల కోసం నిధులు అవసరమైన వారు వాటిని అందించడానికి సిద్ధంగా ఉన్నవారి కోసం వెతుకుతూ ఉంటారు. ఇంకో మాటల్లో చెప్పాలంటే, క్యాపిటల్ మార్కెట్ అనేది వివిధ రకాల ఆర్థిక సాధనాల కొనుగోలు మరియు అమ్మకాలలో వ్యక్తులు నిమగ్నమయ్యే ఒక మార్కెట్

ఇందులో ఒక రెగ్యులేటర్ (సెబీ), స్టాక్ ఎక్స్చేంజీలు (ఎన్ఎస్ఇ / బిఎస్ఇ మొదలైనవి),డిపాజిటరీలు (ఎన్ఎస్డిఎల్ / సిడిఎస్ఎల్) మరియు స్టాక్ బ్రోకర్లు, డిపిలు, కస్టోడియన్లు,మర్చంట్ బ్యాంకర్లు మొదలైన ఇతర మధ్యవర్తులు ఉంటారు.

## 2) సెక్యూరిటీలు అంటే ఏంటి? ప్రైమరీ మరియు సెకండరీ మార్కెట్లు అంటే ఏంటి?

సెక్యూరిటీలు అనేవి క్యాపిటల్ మార్కెట్లలో వర్తకం చేయబడే వివిధ రకాలైన ఆర్థిక సాధనాలు. మరో మాటలో చెప్పాలంటే, ఇవి ఫండ్ అన్వేషించేవారికి ఫండ్ సరఫరాదారు ద్వారా నిధులు అందించబడే సాధనాలు. దీన్ని అర్థం చేసుకోవడానికి మనం ఒక ఉదాహరణ తీసుకుందాం. మిస్టర్ ఎ ఒక పేరుగాంచిన వ్యాపారవేత్త మరియు ఎబిసి లిమిటెడ్ యొక్క మేనేజింగ్ డైరెక్టర్. ఎబిసి లిమిటెడ్ పేరుతో వారు ఒక కొత్త సిమెంట్ ప్లాంట్ను ప్రారంభించాలనుకుంటున్నారు. ఇందుకు అతను లేదా ఎబిసి లిమిటెడ్ గానీ సమకూర్చలేనంత పెద్ద మొత్తంలో డబ్బు (మూలధనం) అవసరం. అందువల్ల, నిధులకు బదులుగా దాని ఈక్విటీ షేర్లను అందించడం ద్వారా క్యాపిటల్ మార్కెట్లోకి ప్రవేశించాలని నిర్ణయించుకుంటుంది. కాబట్టి, ఇది ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్ లేదా ఐపిఓతో ముందుకు వస్తుంది (ఇనిషియల్ ఎందుకంటే ఇది ప్రజల నుండి పెద్ద మొత్తంలో నిధులను ఎబిసి లిమిటెడ్ కోరడం మొదటిసారి కాబట్టి). ఒక అంగీకరించబడిన ధర చెల్లించడం ద్వారా, షేర్లు (వాటాల) కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోవచ్చు. నిర్ణీత ప్రక్రియలు పూర్తి చేయబడిన తర్వాత, కంపెనీ తన బ్యాంక్ ఖాతాలో నిధులను అందుకుంటుంది మరియు అది దరఖాస్తుదారులకు షేర్లను జారీ చేస్తుంది, తద్వారా వారిని సంస్థ యొక్క వాటాదారులుగా చేస్తుంది.

పైన వివరించబడిన ఒక షేర్ అనేది ఒక రకమైన సెక్యూరిటి. ఇతర ఉదాహరణలు - డిబెంచర్లు, బాండ్లు, మ్యూచువల్ ఫండ్ యూనిట్లు, వాణిజ్య పత్రాలు, డిపాజిట్ల సర్టిఫికేట్, ప్రభుత్వ సెక్యూరిటీలు మొదలైనవి.

జారీచేసేవారి ద్వారా సాధారణ ప్రజలకు షేర్లు లేదా సెక్యూరిటీలు జారీ చేయబడడాన్ని 'ప్రైమరీ మార్కెట్' అంటారు. ఇప్పటికే జారీ చేయబడిన మరియు వర్తకం చేయబడిన సెక్యూరిటీలను ట్రేడ్ చేయడానికి (కొనుగోలు మరియు అమ్మకం) మార్కెట్ ప్రదేశమైన స్టాక్ ఎక్స్చేంజ్ ను 'సెకండరీ మార్కెట్' అంటారు. బిఎస్ఇ లేదా ఎన్ఎస్ఇ వంటి స్టాక్ ఎక్స్చేంజీలు అందించిన ప్లాట్ఫార్మ్ పై ఒక సెబీ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్ ద్వారా తన షేర్లను ఏ షేర్ హోల్డరైనా అమ్మకానికి పెట్టవచ్చు. అంగీకరించిన ధర చెల్లించడం ద్వారా ఏ వ్యక్తి అయినా తన స్టాక్ బ్రోకర్ ద్వారా ఈ షేర్లను కొనుగోలు చేయవచ్చు.

### 3) క్యాపిటల్ మార్కెట్లలో ఎన్ఎస్డిఎల్ పాత్ర ఏంటి?

1996 లో స్థాపించబడిన ఎన్ఎస్డిఎల్ నేడు ప్రపంచంలోని అతిపెద్ద డిపాజిటరీలలో ఒకటి. ఒక డిపాజిటరీగా, ఇది ఎలక్ట్రానిక్ రూపం, అనగా డీమెటీరియలైజ్డ్ రూపంలో షేర్లు మరియు ఇతర రకాల సెక్యూరిటీలను కలిగి ఉండటానికి వీలు కల్పిస్తుంది. ఒక డీమాట్ ఖాతాను కలిగి ఉండటం ద్వారా, సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూపంలో స్వంతానికి కలిగి ఉండవచ్చు మరియు అతని / ఆమె డీమాట్ ఖాతా నుండి ఏదైనా ఇతర డీమాట్ ఖాతాకు ఏ సెక్యూరిటీనైనా బదిలీ చేయవచ్చు. భారతీయ క్యాపిటల్ మార్కెట్లకు ఎన్ఎస్డిఎల్ యొక్క సహకారం అనేది అనేక రంగాల్లో దానిని ప్రపంచంలోని ప్రముఖ క్యాపిటల్ మార్కెట్లలో ఒకటిగా నిలిపింది. వివిధ ఉత్పత్తులు మరియు సేవల కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడం మరియు దేశంలో సాటిలేనిఅందుబాటుతో, ఎన్ఎస్డిఎల్ పెట్టుబడిదారులు మరియు ఇతర మధ్యవర్తుల నమ్మకాన్ని గెలుచుకుంది, తద్వారా దాని ట్యాగ్ లైన్ - టెక్నాలజీ, ట్రస్ట్ & రీచ్ ని సార్ధకం చేసుకుంది.

ఎన్ఎస్డిఎల్ తన ౨౭౮ కంటే ఎక్కువ డిపిల (డిపాజిటరీ పార్టిసిపెంట్స్) నెట్వర్క్ ద్వారా పెట్టుబడిదారులు, స్టాక్ బ్రోకర్లు, స్టాక్ ఎక్స్చేంజీలు, సంరక్షకులు మొదలైనవారికి ఎన్నో రకాల సేవలను అందిస్తుంది. అనేక పెద్ద బ్యాంకులు (జాతీయం చేయబడిన, ప్రైవేట్ మరియు సహకార), స్టాక్ బ్రోకర్లు మరియు ఆర్ధిక సంస్థలు ఎన్ఎస్డిఎల్లో డిపిలుగా చేరాయి. దేశ వ్యాప్తంగా, మరియు కొన్ని విదేశాలలో కూడా ఉన్న ౩౧,౦౦౦ కి పైగా సేవా కేంద్రాల నుండి ఎన్ఎస్డిఎల్ డిపిలు పనిచేస్తున్నాయి. ఎన్ఎస్డిఎల్మరియు వారి సేవా కేంద్రాల యొక్క పాల్గొనేవారి జాబితా ఎన్ఎస్డిఎల్వెబ్సైట్ www.nsdl.co.in లో అందుబాటులో ఉంది

### 4) ఒక ఎన్ఎస్డిఎల్ డీమాట్ ఖాతాను ఎలా తెరవాలి?

ఒక డీమాట్ ఖాతాను తెరవడం చాలా సులభం. మీరు చేయాల్సిందల్లా ఒక ఎన్ఎస్డిఎల్ డిపిని సంప్రదించడం, ఇది అవసరమైన వ్యవహారాలను పూర్తి చేయడానికి మీకు సహాయపడుతుంది. మీరు గుర్తింపు ప్రమాణం మరియు చిరునామా ప్రమాణం సమర్పించవలసి ఉంటుంది. ఇంకా, డీమాట్ ఖాతా తెరవడానికి పాన్(PAN) తప్పనిసరి. అదనంగా,మీరు మీ బ్యాంక్ ఖాతా వివరాలను కూడా అందించాల్సి ఉంటుంది. మీ డీమాట్ ఖాతా తెరవబడిన తర్వాత, మీ డిపి మీకు డిపి ఐడి మరియు క్లయింట్ ఐడిని, మీ డీమాట్ ఖాతా సంబంధిత వివరాలు, సుంకం (టారిఫ్) షీట్ మరియు లబ్ధి పొందే యజమాని మరియు డిపాజిటరీ సహభాగి యొక్క హక్కులు &బాధ్యతలు కలిగి ఉండే మీ క్లయింట్ మాస్టర్ రిపోర్ట్ యొక్క కాపీని అందిస్తుంది. మీ వివరాలన్నీ సరిగ్గా నమోదు చేయబడ్డాయని నిర్ధారించుకోవడానికి మీరు క్లయింట్ మాస్టర్ రిపోర్ట్ ను ధృవీకరించాలి.

మీరు షేర్లు మొదలైన వాటిలో వర్తకం (అనగా కొనండి లేదా అమ్మడం) చేయాలనుకుంటే, మీరు ఏదైనా సెబీ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్తో ట్రేడింగ్ / బ్రోకింగ్ ఖాతాను కూడా తెరవవలసి ఉంటుంది. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం 3-ఇన్ -౧(3-ఇన్ -౧ అనేది డీమాట్ ఖాతా, ట్రేడింగ్ ఖాతా మరియు బ్యాంక్ ఖాతా యొక్క కలయిక)ఏర్పాటును అందించే అనేక బ్యాంక్ డిపిలు ఉన్నాయి

**5) మీ ఎన్ఎస్డిఎల్ డీమాట్ ఖాతాతో మీరు ఏం చేయవచ్చు?**

మీ ఎన్ఎస్డిఎల్డీమాట్ ఖాతాతో మీరు చేయగలిగే కొన్ని ముఖ్యమైన విషయాలు క్రింద జాబితాగా ఇవ్వబడ్డాయి -

I) మీరు ఐపిఓలు మరియు ఎన్ఎఫ్ఓల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మీ దరఖాస్తు ఫారంలో డిపి ఐడిమరియు క్లయింట్ ఐడిని సరిగ్గా పేర్కొనడం మర్చిపోకండి. షేర్లు మరియు ఇతర రకాల సెక్యూరిటీలు కొనుగోలు చేయడానికి మరియు నిలిపి ఉంచుకోవడానికి అదే డీమాట్ ఖాతాను ఉపయోగించవచ్చు

II) మీరు మీ డీమాట్ ఖాతాలో అన్ని కార్పొరేట్ ప్రయోజనాలను (బోనస్, రైట్స్ ఇష్యూ మొదలైనవి) ఆటోమేటిగ్గా అందుకుంటారు. మీ కంపెనీ ప్రకటించిన డివిడెండ్, వడ్డీ లేదా మీ బాండ్ పెట్టుబడులపై చెల్లించాల్సిన మెచ్యూరిటీ మొత్తం వంటి నగదు ప్రయోజనాలు మీ డీమాట్ ఖాతాతో లింక్ చేయబడిన బ్యాంకు ఖాతాకు జమ చేయబడతాయి. దయచేసి మీ డీమాట్ ఖాతాలో సరైన బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేయబడి ఉన్నాయని నిర్ధారించుకోండి.

I I I ) మీరు పెట్టుబడులను విక్రయించాల్సిన అవసరం లేకుండా మీ ఆర్థిక అవసరాలను తీర్చుకోవడానికి చాలా బ్యాంకులు మొదలైనవి అందించే 'షేర్లకు వ్యతిరేకంగా రుణం' పొందటానికి మీ డిమాట్ ఖాతాను ఉపయోగించుకోవచ్చు .

IV)కాగితం రూపంలో ఉన్న మీ షేర్లు, బాండ్లు, డిబెంచర్లు, ప్రభుత్వ సెక్యూరిటీలు, సావరిన్ గోల్డ్ బాండ్లు మొదలైనవాటిల్లో మీ పెట్టుబడులన్నింటినీ మరియు స్టేట్మెంట్ రూపంలో ఉన్న మ్యూచువల్ ఫండ్ యూనిట్లను మీ డిపి ద్వారా ద్వారా డీమాట్ రూపంలోకి మార్చుకోవచ్చు.

V) మీరు మీ మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులను ఒకే డీమాట్ ఖాతాలో ఉంచుకోవచ్చు. డీమాట్ ఖాతాలో మ్యూచ్యువల్ ఫండ్ యూనిట్లను ఉంచుకోవడం మీకు విషయాలను ఎంతోసులభతరంచేస్తుంది. మీరు ఎన్ఎస్డిఎల్ సిఎఎస్ద్వారా మీ పోర్ట్ఫోలియోను ఒకే చోట పర్యవేక్షించగలగడం మాత్రమే కాక, ఇది మీ వ్యక్తిగత సమాచారంలో, ఉదాహరణకు, చిరునామా లేదా బ్యాంక్ వివరాలు లేదా నామినీ మొదలైనవి మీరు ఏదైనా మార్పు చేయాలనుకుంటే వివిధ మ్యూచువల్ ఫండ్ హౌస్లతో ప్రమేయం పెట్టుకోవలసిన అవసరం నుండి కూడా మిమ్మల్ని కాపాడుతుంది, దరఖాస్తు ఫారంలో మీ డిపి ఐడిమరియు క్లయింట్ఐడిని పేర్కొనడం ద్వారా డీమాట్ రూపంలో మ్యూచువల్ ఫండ్ యూనిట్లకు మీరు సబ్స్క్రైబ్ చేయవచ్చు. డీమాట్ ఖాతా ద్వారా ఎస్ఐపిద్వారా మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం కూడా సాధ్యమే. మ్యూచువల్ ఫండ్ యూనిట్ల విమోచనం లేదా తిరిగి కొనుగోలు కోసం, మీరు మీ డిపికి ఒక సూచన ఇవ్వవచ్చు లేదా ఎన్ఎస్డిఎల్యొక్క స్పీడ్-ఇ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చు.

VI) మీరు మీ డీమాట్ ఖాతా ద్వారామీ షేర్లను కంపెనీకి టెండర్ చేయడం ద్వారా బైబ్యాక్ (వెనక్కి కొనుక్కోవడం) ఆఫర్లో పాల్గొనవచ్చు.

VII) మీ డీమాట్ ఖాతాను ఆపరేట్ చేయడానికి, మీరు సూచించిన విధంగా మీ డిపికి సూచన ఇవ్వాలి. ప్రత్యామ్నాయంగా, మీరు ఎక్కడైనా మరియు ఏ సమయంలోనైనా, ఎలక్ట్రానిక్ గా మీ డిపికి సూచన ఇవ్వడానికి ఎన్ఎస్డిఎల్యొక్క స్పీడ్-ఇ సదుపాయాన్ని వినియోగించుకోవచ్చు.

https://nsdl.co.in/master_search.php

**డిమాట్ కోసం భౌతిక సెక్యూరిటీలు అందుబాటులో ఉన్నాయేమో తెలుసుకోవడానికి సందర్శించండి: https://nsdl.co.in/master_search.php**

## B. ఎన్ఎస్డిఎల్ డిమాట్ ఖాతాతో అందజేయబడుతున్నవి.

### 1) ఎన్ఎస్డిఎల్ స్పీడ్-ఇ సేవ



స్పీడ్-ఇ (స్పీడీ అని ఉచ్ఛరించబడుతుంది) అనేదిఎన్ఎస్డిఎల్ ద్వారా అందజేయబడుతున్న ఒక ఇంటర్నెట్ ఆధారిత సౌకర్యం. ఇది ఎలక్ట్రానిక్ రూపంలో డెలివరీ, తాకట్టు మరియు మ్యూచువల్ ఫండ్ విమోచనం సంబంధిత సూచనలనుఇవ్వడానికి ఒక డీమాట్ ఖాతాదారుని అనుమతిస్తుంది, ఆ విధంగా ఈ ప్రక్రియను చాలా వేగవంతమైనది, సురక్షితమైనది మరియు సమర్థవంతమైనదిగా చేస్తుంది. అతని / ఆమె డిపి ఈ సేవను అందించినట్లయితే ఒక డీమాట్ ఖాతాదారు ఈ సేవను పొందవచ్చు.మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://eservices.nsdl.com/

### 2) ఎన్ఎస్డిఎల్ మొబైల్ యాప్ మరియు ఐడియాస్ సర్వీస్



ఎన్ఎస్డిఎల్ తన పెట్టుబడిదారుల కోసం ఒక మొబైల్ యాప్ను అభివృద్ధి చేసింది. మీరు డౌన్లోడ్ చేసుకోవచ్చుమరియు మీ మొబైల్ పై మీ డిమాట్ ఖాతాలో ఎప్పుడైనా, ఎక్కడైనా బ్యాలెన్స్లను వీక్షించడానికి మరియు ఇ-వోటింగ్లో పాల్గొనడానికి ఎన్ఎస్డిఎల్మొబైల్ యాప్ ని ఉపయోగించండి. ఇది గూగుల్ ప్లే స్టోర్ మరియు యాప్ స్టోర్ లో అందుబాటులో ఉంది మరియు ఇది పూర్తిగా ఉచితం.

### ৩) NSDL ই-ভোটিং পরিষেবা



ఎన్ఎస్డిఎల్ఎలక్ట్రానిక్ వోటింగ్ (ఇ-వోటింగ్) ప్లాట్ఫార్మ్ అనేది సమావేశ స్థానం వద్ద భౌతికంగా హాజరు కావలసిన అవసరం లేకుండా ఆన్లైన్లో వోటింగ్ హక్కులను వినియోగించుకోవడానికి ప్రతి వాటాదారుని అనుమతిస్తుంది. స్పీడ్-ఇ అలాగే ఎన్ఎస్డిఎల్ మొబైలా యాప్ తో ఇ-వోటింగ్అనుసంధానించబడి ఉంది

మరింత సమాచారం కోసం, దయచేసిసందర్శించండి

https: //www.evoting.nsdl.com/

IndiaBondInfo

వివిధ బాండ్ మరియు డిబెంచర్ల సమాచారం ఒకే చోట https://www.indiabondinfo.nsdl.com

## 4) ఎన్ఎస్డిఎల్ కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్మెంట్ (సిఎఎస్)

I) అతని / ఆమె డీమాట్ ఖాతా (లు) అన్నింటి యొక్క మరియు మ్యూచ్యువల్ ఫండ్ పెట్టుబడి కోసం ప్రతి డీమాట్ ఖాతాదారునికి అకౌంట్ యొక్క స్టేట్మెంట్ రూపంలో ఎన్ఎస్డిఎల్ ఒక కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్మెంట్ (సిఎఎస్) ను పంపుతుంది. మొదటి హోల్డర్ యొక్క పాన్(PAN) ఆధారంగా హోల్డింగ్స్ (కలిగి ఉన్న ఆస్తులు) సమగ్రపరచబడతాయి.

II) ఆ నెలలో ఆ ఖాతాలో గనక ఒక లావాదేవీ ఉంటే ఈ స్టేట్మెంట్ ప్రతి నెలా పంపబడుతుంది. మీరు మీ డిపికి మీ ఇమెయిల్ ఐడి మరియు సమ్మతిని అందించినట్లయితే స్టేట్మెంట్ మీకు ఇమెయిల్ ద్వారా పంపబడుతుంది.

III) మీ అన్ని డీమాట్ ఖాతాలు మరియు మ్యూచువల్ ఫండ్ ఫోలియోలలో మీ ప్రతి ఒక్క పెట్టుబడి కోసం స్టేట్మెంట్ వ్యవధి మరియు ముగింపు బ్యాలెన్స్ ని తనిఖీ చేయండి.

IV) స్టేట్మెంట్ మీ ప్రతి పెట్టుబడి యొక్క ధర, మొత్తం పోర్ట్ఫోలియో విలువ మరియు ఆ వ్యవధిలో మొత్తం పోర్ట్ఫోలియో విలువలోని మార్పులను చూపించే గ్రాఫ్ ను కూడా చూపిస్తుంది.

V) ఇది మీ కెవైసితాజాగా ఉందా, మీ ఎంఎఫ్ఫోలియోలు మొదలైన వాటిలో పేర్కొనబడిన ఇమెయిల్ ఐడి మరియు మొబైల్ నంబర్ వంటి ఇతర వివరాలను కూడా చూపిస్తుంది. మీరు ఏదైనా వ్యత్యాసం గమనించినా లేదా ఒక నవీకరణ అవసరమైనా, మీరు మ్యూచువల్ ఫండ్కంపెనీ లేదా దాని రిజిస్ట్రార్ ను సంప్రదించవచ్చు.

VI) స్టేట్మెంట్ అందకపోయినా లేదా స్టేట్మెంట్ లో మీకు ఏదైనా వ్యత్యాసం కనిపిస్తే, దయచేసి వెంటనే మీ డిపిని సంప్రదించండి.

VII) https://nsdlcas.nsdl.com/ వద్దఎన్ఎస్డిఎల్ ఒక ఆన్లైన్ సదుపాయాన్ని అభివృద్ధి చేసింది, ఇది ఎన్ఎస్డిఎల్ డీమాట్ ఖాతాదారులు ఎన్ఎస్డిఎల్నుండి ఇమెయిల్ (ఇ-సిఎఎస్) ద్వారా సిఎఎస్ అందుకోవడం కోసం నేరుగా ఎన్ఎస్డిఎల్ కు ఇమెయిల్ ఐడిని అందించడానికి వీలు కల్పిస్తుంది.

STORABLE SECURE SWIFT SIMPLE CAS

క్యుఆర్ కోడ్ ని స్కాన్ చేయడం ద్వారా
ఇ-సిఎఎస్ కు సబ్స్క్రైబ్ చేయండి

## C. ఒక వివేకంగల పెట్టుబడిదారుగా ఉండటం

మీరు ఒక వివేకంగల పెట్టుబడిదారుగా ఉన్నారని నిర్ధారించుకోండి.
ఒక వివేకంగల పెట్టుబడిదారు....

- క్యాపిటల్ మార్కెట్లో ఏదైనా పెట్టుబడి కోసం ఎల్లప్పుడూ ఒక సెబీ రిజిస్టర్డ్ స్టాక్ బ్రోకర్తో లేదా అధీకృత వ్యక్తితో వ్యవహరిస్తారు.
- సంతకం చేయడానికి ముందు అన్ని పత్రాలను జాగ్రత్తగా చదువుతారు.
- సంతకం చేసిన పత్రాలు, ఖాతా స్టేట్మెంట్లు, అందుకున్న కాంట్రాక్ట్ నోట్స్ మరియు చేసినచెల్లింపుల గురించిన ఒక రికార్డు ఉంచుకుంటారు.
- క్రమానుగతంగా అతని / ఆమె ఆర్థిక లక్ష్యాలను మరియు పోర్ట్ఫోలియోను సమీక్షించుకుంటారు.
- సమర్థవంతమైన పర్యవేక్షణ కోసంమొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడిని నమోదు చేస్తారు మరియు మొబైల్ యాప్, ఎన్ఎస్డిఎల్, ఇ-సిఎ ఎస్, ఐడిఇఎఎస్, వంటి ఎన్ఎస్డిఎల్ సదుపాయాలను ఉపయోగిస్తారు
- మ్యూచువల్ ఫండ్స్ కు సంబంధించిన ఏదైనా సేవ కోసం ఎల్లప్పుడూ ఎఎంఎఫ్ఐ రిజిస్టర్డ్ మ్యూచ్యువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్లతో వ్యవహరిస్తారు.
- ఎల్లప్పుడూ బ్యాంకింగ్ మార్గాలను ఉపయోగించి పెట్టుబడులు పెడతారు, అనగా నగదులో ఏ వ్యవహారం లేదు అని.

## ౨) డీమాట్ ఖాతా గురించి జాగ్రత్త తీసుకోవడం

మీరు మీ డీమాట్ ఖాతాలో విలువైన పెట్టుబడులను కలిగి ఉంటారు. మీరు ఎన్ఎస్డిఎల్ డీమాట్ ఖాతా యొక్క వివిధ లక్షణాలను ఆనందించేటప్పుడు మీ పెట్టుబడులు సురక్షితంగా ఉండేలా చూడటానికి క్రింద జాబితా చేయబడిన ప్రాథమిక విషయాలు కొన్నింటిని గురించి జాగ్రత్త తీసుకోవడం చాలా ముఖ్యం

I) మీ వ్యక్తిగత సమాచారం (ఉదాహరణకు చిరునామా) లేదా సూచించిన ఆకృతిలో మీ డీమాట్ ఖాతాకు లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా వివరాలలో ఏదైనా మార్పు గురించి వెంటనే మీ డిపికి తెలియజేయండి మరియు సిస్టమ్లో నవీకరణ యొక్క ధృవీకరణను పొందండి.

II) మీ డీమాట్ ఖాతాలో నామినేషన్ సదుపాయాన్ని పొందండి. ఖాతాదారుని మరణం విషయంలో ఇది షేర్ల ప్రసార ప్రక్రియను సులభతరం చేస్తుంది. మీరు మీ డీమాట్ ఖాతాలో 3 వరకు నామినీలను పేర్కొనవచ్చు. మీకు కావలసివచ్చినప్పుడు ఎప్పుడైనా నామినీ (ల) పేరు మార్చవచ్చు.

III) మీ డీమాట్ ఖాతాను ఆపరేట్ చేయడానికి ఎవరికైనా పవర్ ఆఫ్ అటార్నీ మంజూరు చేసే ముందు మంజూరు చేయబడే అధికారాల పరిధిని మరియు చిక్కులను జాగ్రత్తగా పరిశీలించండి.

IV) మీ క్లయింట్ ఐడితో పాటు క్రమ సంఖ్యతో ప్రతి స్లిప్ ముందుగా ప్రింట్ చేయబడి ఉంటే మాత్రమే మీ డిపి నుండి డెలివరీ ఇన్స్ట్రక్షన్ స్లిప్ (డిఐఎస్) పుస్తకాన్ని అంగీకరించండిమరియు దానిని సురక్షితంగా ఉంచండి. ఏదైనా ఖాళీ ఫారం లేదా డిఐఎస్ ను ఎన్నడూ సంతకం చేయవద్దు. ఫారంను పూర్తిగా నింపి ఆపై మాత్రమే సంతకం చేయాలని గుర్తుంచుకోండి.

V) నేరుగా ఎన్ఎస్డిఎల్ నుండి ఎస్ఎంఎస్ హెచ్చరికలు మరియు క్రమబద్ధంగానవీకరణలను అందుకోవడానికి మీ మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ ఐడిని ఖాతా తెరిచే ఫారంలో పేర్కొనండి. ఈ సౌకర్యం మీకు ఎటువంటి ఛార్జి లేకుండా అందించబడుతుంది. ఒకవేళ మీరు మీ మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడిని మార్చుకుంటే, వెంటనే సూచించిన మార్గంలో మీ డిపికి తెలియజేయండి మరియు సిస్టమ్లో నవీకరణ యొక్క ధృవీకరణను పొందండి. ఇది మీరు ఎన్ఎస్డిఎల్ నుండి హెచ్చరికలను పొందడాన్ని కొనసాగించేలాగా నిర్ధారిస్తుంది

VI) ఇమెయిల్ ద్వారా నేరుగా ఎన్ఎస్డిఎల్ నుండి మీ పెట్టుబడులన్నింటి యొక్క ఒక ఏకీకృత స్టేట్మెంట్ పొందడానికి https://nsdlcas.nsdl.com/ వద్ద ఎన్ఎస్డిఎల్ ఇ-సి ఎఎస్ కు సబ్స్క్రైబ్ చేయండి.

VII) ఎన్ఎస్డిఎల్ యొక్క వివిధ ఉత్పత్తులు మరియు సేవలు మరియు డిపాజిటరీ సిస్టమ్ యొక్క ఇతర ముఖ్యమైన లక్షణాలు




గురించి మిమ్మల్ని నవీకరించి ఉంచడానికి 'ది ఫైనాన్షియల్ కెలేడోస్కోప్' అనే ఒక నెలవారీ వార్తాలేఖను ఎన్ఎస్డిఎల్ ప్రచురిస్తుంది

https://nsdl.co.in/e-newsletter.php వద్ద మీ ఇమెయిల్ ఐడిని అందించడం ద్వారా ఇప్పుడే దీనికి సభ్యత్వాన్ని పొందండి

ఈ వార్తాలేఖ యొక్క మునుపటి సంచికలు అన్నీ మీరు చదవడం కోసం ఇక్కడ అందుబాటులో ఉన్నాయి https://nsdl.co.in/publications/nest.php

# D. మరింత సమాచారం

## 1. అందని డివిడెండ్ / షేర్లకు ఐఇపిఎఫ్ నుండి వాపసు క్లెయిమ్ చేయడం

ఏ కారణం చేతనైనా ఏడు వరుస సంవత్సరాల పాటు చెల్లించబడకుండా లేదా క్లెయిమ్ చేయబడకుండా ఉన్న అన్ని డివిడెండ్లు మరియు షేర్లు వాటి సంబంధితకంపెనీల ద్వారా ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్ మరియు ప్రొటెక్షన్ ఫండ్ (ఐఇపిఎఫ్) అథారిటీకి బదిలీ చేయబడతాయి. ఐఇపిఎఫ్ అథారిటీ అనేది కంపెనీల చట్టం, ౨౦౧౩ లోని నిబంధనల ప్రకారం రూపొందించబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. చెల్లించబడని డివిడెండ్ మరియు / లేదా క్లెయిమ్ చేయబడని షేర్లను అందుకోవడానికి పెట్టుబడిదారు లేదా అతని / ఆమె అధీకృత ప్రతినిధిఐఇపిఎఫ్అథారిటీకి క్లెయిమ్ ను సమర్పించాలి. క్లెయిమ్ చేస్తున్న వ్యక్తి ఐఇపిఎఫ్ - ౫ ఫారంను డౌన్లోడ్ చేసుకోవాలి,దాన్ని నింపి ఐఇపిఎఫ్ అథారిటీకి ఆన్లైన్లో అప్లోడ్ చేయాలి. అలాగే, ఆన్లైన్లో ఉత్పత్తి చేయబడిన క్లెయిమ్ ఫారం మరియు రసీదులను ప్రింట్ చేసి అవసరమైన మద్దతు పత్రాలతో పాటు, సంబంధిత కంపెనీ నియమించిన నోడల్ అధికారికి భౌతిక రూపంలో సమర్పించాలి. క్లెయిమ్ యొక్క ధృవీకరణ అనంతరం,ఐఇపిఎఫ్ అథారిటీకి క్లెయిమ్ ను కంపెనీ ధృవీకరిస్తుంది, అది ఎలక్ట్రానిక్ బదిలీ ద్వారా హక్కుదారుకు అతని / ఆమె యొక్క లింక్ చేయబడి ఉన్న బ్యాంక్ ఖాతాలో వాపసు చెల్లింపును ప్రారంభిస్తుంది. ఒకవేళ క్లెయిమ్ గనక షేర్ల కోసం అయితే, క్లెయిమ్ ఫారంలో పేర్కొన్న పెట్టుబడిదారు యొక్క డీమాట్ ఖాతాకు అవి జమ చేయబడతాయి. ఒక దరఖాస్తుదారు ఒక ఆర్థిక సంవత్సరంలో ప్రతి ఒక్క కంపెనీకి ఒక క్లెయిమ్ ఫారం ను దాఖలు చేయవచ్చు. మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి http://www.iepf.gov.in/.

క్లెయిమ్ చేయబడని షేర్లు మరియు డివిడెండ్ల వివరాలను ప్రచురించాల్సిన అన్ని కంపెనీలు తమ వెబ్సైట్లో ప్రచురించవలసిన అవసరం ఉందని తెలుసుకోవడం ముఖ్యం.

## 2. సెక్యూరిటీల బదిలీకి డిమాట్ తప్పనిసరి

ఏప్రిల్ ౧, ౨౦౧౯ నుండి లిస్టెడ్ (జాబితా చేయబడిన) కంపెనీల సెక్యూరిటీల బదిలీ ఏదైనా డీమాట్ రూపంలో ఉంటుంది అని సెబి ఆదేశించింది. మరో మాటలో చెప్పాలంటే, మీరు లిస్టెడ్ కంపెనీ షేర్లను భౌతిక రూపంలో కలిగి ఉంటే మరియు వాటిని వేరొకరికి బదిలీ చేయాలనుకుంటే, ఏప్రిల్ ౧, ౨౦౧౯ నుండి మీరు వాటిని డీమాట్ రూపంలోకి మార్చిన తర్వాత మాత్రమే అలా చేయగలరు. భౌతిక రూపంలో ఉన్న షేర్ల కోసం ఈ తేదీ నుండి కేవలం ట్రాన్స్మిషన్ (అంటే షేర్ కలిగి ఉన్నవారి మరణం విషయంలో షేర్ల బదిలీ) మరియు ట్రాన్స్పొజిషన్ (అంటే షేర్ కలిగి ఉన్నవారి పేర్ల వరుస క్రమంలో మార్పు) మాత్రమే అనుమతించబడుతుంది. అందువల్ల ఒక డీమాట్ ఖాతాను తెరిచి, మీ షేర్లను వీలైనంత త్వరగా డీమాట్లోకి మార్చుకోవడం ప్రయోజనకరం.

### 3. లిస్ట్ చేయబడని పబ్లిక్ కంపెనీలకు డీమాట్ తప్పనిసరి

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఎ) సెప్టెంబర్ ౧౦, ౨౦౧౮ నాడు ఒక నోటిఫికేషన్ జారీ చేసింది, దీని ప్రకారం లిస్ట్ చేయబడని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు డిపాజిటరీ వ్యవస్థలో చేరాలి మరియు వారి షేర్లను డీమాట్ కోసం అందుబాటులో ఉంచాలి. ఇక పై ఈ కంపెనీల షేర్ల జారీ డిమాట్ రూపంలో మాత్రమే సాధ్యమవుతుంది. ఈ రెండుఅవసరాలూ కూడా అక్టోబర్ ౨, ౨౦౧౮ నుండి అమలులోకి వస్తాయి. పెట్టుబడిదారుల దృష్టి కోణం నుండి, అటువంటి లిస్ట్ చేయబడని కంపెనీల్లో వారు కలిగి ఉన్నవాటిని డీమాట్ రూపంలోకి మార్చడం మరియు దానికి సంబంధించిన ప్రయోజనాలను పొందడం ఇప్పుడు సాధ్యమవుతుంది.మీకు ఇప్పటికే గనక ఒక డీమాట్ ఖాతా ఉంటే, ఈ షేర్లను కలిగి ఉండటానికి మీరు మరొక డీమాట్ ఖాతాను తెరవవలసిన అవసరం లేదని గమనించగలరు. కాగితం రూపంలో ఉన్న మీ పెట్టుబడులను అదే డీమాట్ ఖాతాలో డీమాట్ రూపంలోకి మార్చుకోవచ్చు, అయితే ఆ కలిగి ఉన్న వాటి ప్యాటర్న్ఒకే విధంగా ఉండి ఉండాలి.

### 4. పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలు

ఎన్ఎస్డిఎల్ దేశవ్యాప్తంగా పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుంది. ఇటువంటి కార్యక్రమాలు యొక్క షెడ్యూల్ ఇక్కడ అందుబాటులో ఉంటుంది https://nsdl.co.in/Investor-Awareness-Programmes.php

మీరు మీ నగరం, హౌసింగ్సొసైటీ, కాలేజ్, సంస్థ మొదలైనవాటిలో పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలనుకుంటే

మాకు తప్పక ఇక్కడికి వ్రాయండిinfo@nsdl.co.in

### 5. ఫిర్యాదుల పరిష్కారం

మీ డీమాట్ ఖాతాకు సంబంధించి మీకు ఏమైనా ఫిర్యాదులు ఉంటే, దయచేసి మాకు ఇక్కడికి వ్రాయండి relations@nsdl.co.in లేదా మీరు అదే విషయాన్ని ఆన్లైన్లో సెబితో ఇక్కడ నమోదు చేయవచ్చు https://scores.gov.in/scores/Welcome.html

### 6. ఎన్ఎస్డిఎల్ యొక్క ౧౦౦% అనుబంధ సంస్థ అయిన ఎన్డిఎమ్ఎల్ యొక్క ఇతర ఉపయోగకరమైన సేవలు

I) (నేషనల్  స్కిల్స్ రిజిస్ట్రీ): ఎన్ఎస్ఆర్అనేది ఒక వెబ్ ఆధారిత వ్యవస్థ, ఇది భారతీయ ఐటి &ఐటిఇఎస్ / బిపిఓ పరిశ్రమల ప్రస్తుత మరియు భవిష్యత్తు ఉద్యోగుల సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఇది నాస్కోమ్ (N A S S C O M) వారు చేపట్టిన ఒక కార్యక్రమం. మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://nationalskillsregistry.com/

II) (నేషనల్  స్కిల్స్ రిజిస్ట్రీ): ఎన్ఎస్ఆర్అనేది ఒక వెబ్ ఆధారిత వ్యవస్థ, ఇది భారతీయ ఐటి &ఐటిఇఎస్ / బిపిఓ పరిశ్రమల ప్రస్తుత మరియు భవిష్యత్తు ఉద్యోగుల సమాచారాన్ని కలిగి ఉంటుంది. ఇది నాస్కోమ్ (N A S S C O M) వారు చేపట్టిన ఒక కార్యక్రమం. మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://nationalskillsregistry.com/

II) కెవైసి రిజిస్ట్రేషన్ ఏజెన్సీ: పెట్టుబడిదారుల కేంద్రీకృత కెవైసిరికార్డుల అప్లోడ్ మరియు డౌన్లోడ్. మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://kra.ndml.in/

III) నేషనల్ అకాడెమిక్ డిపాజిటరీ (ఎన్ఎడి): విద్యార్థులు, వెరిఫైయర్లు మరియు అకాడెమిక్ సంస్థలకు అందుబాటులో ఉండే డిజిటలైజ్ చేయబడిన అధీకృత అకాడెమిక్ సర్టిఫికెట్లు. మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://nad.ndml.in/

IV) ఎన్ఐఆర్ ఖాతా (ఇ-ఇన్సూరెన్స్ ఖాతా):

ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్డిఎఐ)తరపున ఎన్డిఎంఎల్ ఒక బీమా రిపోజిటరీని ఏర్పాటు చేసింది. ఇది ఒక్కటే ఇ-ఇన్సూరెన్స్ ఖాతా ( ఇ-ఐఎ)లో అన్ని రకాల భీమా పాలసీలను ఎలక్ట్రానిక్ రూపంలో ఉంచడానికి వీలు కల్పిస్తుంది

మరియు ఒకే లాగిన్తో అన్ని బీమా పాలసీలను యాక్సెస్ చేయడానికి బీమాదారుకి అవకాశం కల్పిస్తుంది. ఈ ఖాతాను ఉచితంగా తెరవవచ్చు.

మరింత సమాచారం కోసం, దయచేసి సందర్శించండి https://www.nir.ndml.in/

NATIONAL SECURITIES DEPOSITORY LIMITED

**NSDL**
Technology, Trust & Reach

# ఫీడ్ బ్యాక్ ఫారం

(మీరు మా పెట్టుబడిదారు అవగాహన కార్యక్రమానికి హాజరవుతూ ఉన్న సందర్భంలో ఈ ఫారం ఉపయోగించాలి)

**తేది** DD MM YYYY **స్థానం**

| కార్యక్రమం వివరాలు | బాగాలేదు | సంతృప్తికరంగా ఉంది | బాగుంది | అద్భుతంగా ఉంది |
|---|---|---|---|---|
| కార్యక్రమం కోసం చేసిన ఏర్పాట్లు మీకు ఎలా నచ్చాయి? | | | | |
| ఇవ్వబడిన మెటీరియల్ యొక్క నాణ్యత | | | | |
| **ట్రైనర్ మూల్యాంకనం సెషన్ ౧ కోసం – పేరు:** | | | | |
| విషయ పరిజ్ఞానం | | | | |
| కమ్యూనికేషన్ మరియు ప్రెజెంటేషన్ | | | | |
| వినేవారితో పరస్పర సంభాషణ | | | | |
| **ట్రైనర్ మూల్యాంకనం సెషన్ ౨ కోసం – పేరు:** | | | | |
| విషయ పరిజ్ఞానం | | | | |
| కమ్యూనికేషన్ మరియు ప్రెజెంటేషన్ | | | | |
| వినేవారితో పరస్పర సంభాషణ | | | | |

- **ఈ పెట్టుబడిదారుల అవగాహన కార్యక్రమం గురించి మీరు ఎలా తెలుసుకున్నారు? దయచేసి వర్తించే పెట్టెను టిక్ చేయండి**

☐ ఇ-మెయిల్ ☐ ఎస్ఎంఎస్ ☐ వార్తాపత్రిక ☐ ఇతరం ____________________

- **కార్యక్రమాన్ని మెరుగుపరచడానికి మీ సూచనలు?**

------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------
------------------------------------------------------------

- **మీరు మా వార్తాలేఖ 'ది ఫైనాన్షియల్ కెలేడోస్కోప్' ను అందుకోవాలనుకుంటే దయ చేసి మీ ఇమెయిల్ ఐడిని పేర్కొనండి**

------------------------------------------------------------

**పేరు** ____________________ **మొబైల్ నం** ____________________

NATIONAL SECURITIES DEPOSITORY LIMITED

NSDL
Technology, Trust & Reach

(దయచేసి ఈ ఫారమ్ నింపి మాకు అప్పగించండి / మాకు పంపండి.)

**1) మీకు ఒక డీమాట్ ఖాతా ఉందా?**

**2) ఒకవేళ లేకపోతే, మీరు డీమాట్ ఖాతా తెరవాలనుకుంటున్నారా?**

☐ తెలుసు ☐ తెలియదు

**3) అవును అయితే, మీరు డీమాట్ ఖాతా తెరిచినందుకు మా డిపిలలో ఒకరు మిమ్మల్ని సంప్రదించడానికి ఇష్టపడతారా?**

☐ తెలుసు ☐ తెలియదు

**4) మీరు మీ మ్యూచువల్ ఫండ్ యూనిట్లను డిమాట్ రూపంలోకి మార్పిడి చేసుకోవచ్చని మీకు తెలుసా?**

☐ తెలుసు ☐ తెలియదు

**5) మీరు మ్యూచువల్ ఫండ్ యూనిట్లను నేరుగా డీమాట్ రూపంలో కొనుగోలు చేయవచ్చని మీకు తెలుసా?**

☐ తెలుసు ☐ తెలియదు

**6) డీమాట్ రూపంలో మరియు మ్యూచువల్ ఫండ్యూనిట్లలో ఉన్న మీ పెట్టుబడులు అన్ని వివరాలను కలిగి ఉన్న ఒక కన్సాలిడేటెడ్ ఖాతా స్టేట్మెంట్ ను ఎన్ఎస్డిఎల్ పంపుతుందని మీకు తెలుసా?**

☐ తెలుసు ☐ తెలియదు

## NSDL-এর বিনিয়োগকারী কেন্দ্রিক পণ্যসামগ্রী এবং পরিষেবাসমূহ

### I)ఐడియాస్

నవీకరించబడిన హోల్డింగ్స్ మరియు వెల కట్టడం ఆన్లైన్లో
చూసేందుకు పెట్టుబడిదారులకు సదుపాయం
క్యుఆర్ కోడ్ స్కాన్ చేసి క్రింది లింక్ సందర్శించండి
https://eservices.nsdl.com/

### II)ఎన్ఎస్డిఎల్ మొబైల్ యాప్

హోల్డింగ్ స్టేట్మెంట్ ను ఎప్పుడైనా, ప్రయాణంలో ఎక్కడైనా
చూడటానికి మొబైల్ యాప్.
యాప్ డౌన్లోడ్ చేసుకోవడానికి క్యుఆర కోడ్ స్కాన్ చేయండి
గూగుల్ ప్లే స్టోర్ మరియు ఆపిల్ యాప్ స్టోర్లో లభిస్తాయి.

#### ప్లే స్టోర్ కోసం

https://play.google.com/store/apps/details?id=com.msf.NSDL.Android

#### యాప్ స్టోర్ కోసం

https://itunes.apple.com/in/app/nsdl/id922834763?mt=8

### iii) నేషనల్ ఇన్సూరెన్స్ రిపొజిటరీ (ఎన్ఐఆర్)

అన్ని భీమా పాలసీలను, అంటే జీవిత అలాగే జీవిత-కాని వా
టిని ఒకే చోట కలిగి ఉండటానికి ఉచిత ఇ-ఇన్సూరెన్స్ ఖాతా.
ఈ రోజే ఒక ఉచిత ఇ-ఇన్సూరెన్స్ ఖాతా తెరవండి!

క్యుఆర్ కోడ్ను స్కాన్ చేయండి లేదా క్రింది లింక్ను సందర్శించండి
https://nironline.ndml.in/NIR/onlineEiaApplicationFormEkyc.html

### IV) నేషనల్ అకాడెమిక్ డిపాజిటరీ (ఎన్ఎడి)

విద్యాపరమైన సర్టిఫికేట్లను చూడటానికి ఉచిత ఆన్లైన్ విద్యార్థి ఖాతా.
ఈ రోజే ఒక ఉచిత ఎన్ఎడి ఖాతాను తెరవండి!
క్యుఆర్ కోడ్ను స్కాన్ చేయండి లేదా క్రింది లింక్ను సందర్శించండి
https://nad.ndml.in/NAD/newStudentRegistrationScreen.html

#### గమనికలు

NSDL
Technology, Trust & Reach

# ప్రధాన కార్యాలయం

## ముంబై

౪ వ అంతస్తు, 'ఎ' వింగ్, ట్రేడ్ వర్ల్డ్, కమలా మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబై - ౪౦౦౦౧౩ టెల్ .: (౦౨౨) ౨౪౯౯ ౪౨౦౦ ఇమెయిల్: info@nsdl.co.in

# బ్రాంచ్ కార్యాలయాలు

## అహ్మదాబాద్

౪౦౨, ౪వ అంతస్తు, హెరిటేజ్ హొరైజోన్, ఆఫ్ సి. జి. రోడ్, నవరంగపుర, అహ్మదాబాద్ -౩౮౦౦౦౯. టెల్ .: (౦౭౯) ౨౬౪౬ ౧౩౭౫

## బెంగళూరు

ఆఫీస్ నెం ౧౦౬, డిబిఎస్ హౌస్, ౨౬, కన్నింఘమ్ రోడ్, బెంగళూరు - ౫౬౦౦౫౨. టెల్ .: (౦౮౦) ౪౦౪౦ ౭౧౦౬

## చెన్నై

౬ ఎ, ౬ వ అంతస్తు, కెన్సెస్ టవర్స్, # ౧ రామకృష్ణ వీధి, నార్త్ ఉస్మాన్ రోడ్, టి. నగర్, చెన్నై - ౬౦౦౦౧౭. టెల్ .: (౦౪౪) ౨౮౧౪ ౩౯౧౧ / (౦౪౪) ౨౮౧౪ ౩౯౧౭

## హైదరాబాద్

ఆఫీస్ నెంబర్ ౧౨౩, హైదరాబాద్ రెగస్ మిడ్-టౌన్, ౧ వ అంతస్తు, మిడ్ టౌన్ ప్లాజా, రోడ్ నెం ౧, బంజారా హిల్స్, హైదరాబాద్ - ౫౦౦౦౩౩. టెల్ .: (౦౪౦) ౪౪౩౩ ౪౧౭౮

## కొచీ

స్వీయిట్ నెం. ఎస్ - ౧౦౫, మోన్లాష్ బిజినెస్ సెంటర్, ౪ వ అంతస్తు, క్రెసెన్స్ టవర్, ఎన్హెచ్ ౪౭, చంగంపూజ నగర్ పోస్ట్, కొచ్చి - ౬౮౨౦౩౩. టెల్ .: (౦౪౮౪) ౨౯౩౩ ౦౭౫

## కోల్కతా

యూనిట్ ౨ ఇ, ౨ వ అంతస్తు, ది మిలీనియం, ౨౩౫/౨ ఎ, ఎ.జె.సి.బోస్ రోడ్, కోల్కతా - ౭౦౦౦౨౦. టెల్ .: (౦౩౩) ౨౨౯౦ ౪౨౪౩ / (౦౩౩) ౨౨౯౦ ౪౨౪౬

## న్యూఢిల్లీ

యూనిట్ నం. ౬౦౧, ౬౦౩, ౬౦౪, ౬ వ అంతస్తు, టవర్-ఎ, నౌరంగ్ హౌస్, కస్తూర్బా గాంధీ మార్గ్, కన్నాట్ ప్లేస్, న్యూ ఢిల్లీ - ౧౧౦౦౦౧. టెల్ .: (౦౧౧) ౨౩౩౫ ౩౮౧౪ / (౦౧౧) ౨౩౩౫ ౩౮౧౫

---

**ఇన్వెస్టర్ రిలేషన్షిప్ సెల్**
ఇమెయిల్ relations@nsdl.co.in

November - 2019

**ఇన్వెస్టర్ హెల్ప్ లైన్ (టోల్ ఫ్రీ) - 1800 222 990**
www.nsdl.co.in